


విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 31-03-2022 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 162 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# కొత్త జిల్లాలకు కేబినెట్ ఆమోదం

- అవతరణకు ముహూర్తం ఖరారు
- ఏప్రిల్ 4వ తేదీన ఉదయం 9గం.05ని నుంచి 9గం.45ని.
- మధ్య కొత్త జిల్లాల అవతరణ
- 26 జిల్లాల ఏర్పాటునకు గానూ వర్చువల్‌గా ఆమోదం




## జిల్లాల పునర్విభజనపై సీఎం జగన్ కీలక ఆదేశాలు

అమరావతి : కొత్త జిల్లాల ఏర్పాటుపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. కొత్త జిల్లాల అవతరణ, మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్తులో నిర్మించనున్న పరిపాలనా సముదాయాల నిర్మాణం తదితర అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. ఏప్రిల్ 4 ఉదయం 9:05 నుంచి 9:45ల మధ్య కొత్త జిల్లాల అవతరణకు ముహూర్తం ఖరారు కాగా, దీనికి సీఎం ఆమోదం తెలిపారు.

ఏప్రిల్ 6న వాలంటీర్ల సత్కారం, ఏప్రిల్ 8న వసతి దీవెన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి వివరాలను సీఎంకు నివేదించిన సీఎస్ సహా, ఇతర ఉన్నతాధికారులు, కొత్తజిల్లాలకు సంబంధించి ప్రజలనుంచి 16,600 సలహాలు, అభ్యంతరాలు వచ్చాయన్న అధికారులు ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా చేయాల్సిన మార్పులు, చేర్పులు చేశామన్న అధికారులు ప్రజలు, ప్రజాప్రతినిధులతో చర్చించిన తర్వాతనే కలెక్టర్లు సిఫార్సులు చేశారన్న అధికారులు సిబ్బంది విభజన, వారికి పోస్టింగుల్లో సిక్స్ పాయింట్ ఫార్ములా, రాష్ట్రపతి ఉత్తర్వులు.. అన్నింటినీ పరిగణలోకి తీసుకున్నామన్న అధికారులు వీటిని పరిగణలోకి తీసుకునే కొత్త జిల్లాల పాలనాయంత్రాంగం నిర్మాణం, పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలు తయారుచేశామన్న అధికారులు కొత్తజిల్లాలకు సిబ్బంది వెళ్లేలోగా అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని ఎప్పటికప్పుడు సరిచూసుకోవడానికి

తరువాయి 2లో..




ఆంధ్రప్రదేశ్ కొత్త జిల్లాల ఏర్పాటునకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఏప్రిల్ 4వ తేదీన ఉదయం 9గం.05ని నుంచి 9గం.45ని. మధ్య కొత్త జిల్లాల అవతరణ జరగనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొత్త జిల్లాలకు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర పడింది. 26 జిల్లాల ఏర్పాటునకు గానూ వర్చువల్‌గా ఆమోదం తెలిపింది కేబినెట్. కొత్తగా పార్వతీపురం మన్యం, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ, రాజమండ్రి, నరసాపురం, బాపట్ల, నర్సరావుపేట, తిరుపతి, అన్నమయ్య, నంద్యాల, సత్యసాయి, ఎన్టీఆర్ విజయవాడ జిల్లాలు అమలులోకి రానున్నాయి. పలాస, బొబ్బిలి, చీపురుపల్లి, భీమిలి, కొత్తపేట, భీమవరం,

తరువాయి 2లో..

### చట్టసభల్లో ఓబీసీలకు

# రిజర్వేషన్లు కల్పించాలి

- వెంటనే బీసీ జనగణన చేపట్టాలి
- జ్యుడీషియరీలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి
- ఆదర్శ గ్రామాలకు వెంటనే నిధులు మంజూరు చేయాలి
- రాష్ట్రం తరహాలో దేశమంతా బీసీ సంక్షేమ పథకాలకు కేంద్రం చొరవ చూపాలి
- ప్రధానమంత్రికి వైయస్సార్‌సీపీ ఎంపీల విజ్ఞప్తి



న్యూ ఢిల్లీ (విజయభాను న్యూస్): వైయస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ, అయోధ్య రామిరెడ్డి బుధవారం ప్రధాని నరేంద్రమోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏపీ భవన్‌లో ఎంపీలు పిల్లి సుభాష్‌చంద్రబోస్, మోపిదేవి వెంకటరమణ మీడియాతో మాట్లాడుతు చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అదే విధంగా జ్యూడీషియరీలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశాం. అంత కంటే ముందే బీసీ జనగణన చేయాలని కూడా కోరాం. ఎందుకంటే అది

తరువాయి 2లో..

### బేటీ బచావ్-బేటీ పడావ్ ప్రచారంలో

# నిధుల దుర్వినియోగం

### రాజ్యసభలో మంత్రిని ప్రశ్నించిన విజయసాయి రెడ్డి



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్): బేటీ బచావ్-బేటీ పడావ్ పథకం ప్రచారం కోసం 2016-2019 మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 447 కోట్ల రూపాయలలో 79 శాతం నిధులు కేవలం మీడియా ప్రచారానికే వినియోగించినట్లుగా మహిళా సాధికారితపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయీ సంఘం నివేదిక పేర్కొంది. అంటే నిధుల వినియోగానికి సంబంధించిన నిర్దేశించిన విధివిధానాలను ఉల్లంఘించేలా ఈ పథకైం మీడియా ప్రచారం కోసం అడ్డగోలుగా ఖర్చు చేయడానికి కారణాలు ఏమిటని బుధవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీని ప్రశ్నించారు.

# తప్పనిసరై గృహ విద్యుత్ ధరల పెంపు




వార్త 7లో...




# ఎస్.సి./ఎస్.టి. అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి



### హత్యకు గురయిన బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు

### జిల్లా కలక్టరు డా. ఎ. మల్లిఖార్జున

విశాఖపట్నం (విజయభాను న్యూస్): షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారిపై దాడులకు పాల్పడిన కేసులను సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని జిల్లా కలక్టరు డా ఎ.మల్లిఖార్జు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్.సి./ఎస్.టి. కేసులపై జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగు కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగు కేసులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కేసులు త్వరగా పూర్తి

తరువాయి 2లో..

# మలేరియా సబ్ యూనిట్ అధికారిగా నగేష్ పట్నాయక్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : స్థానిక పితాపురం కాలనీ లో గల ఎన్.సీ.వి.బీ.డీ.సీ కార్యాలయంలో మలేరియా సబ్ యూనిట్ అధికారిగా నగేష్ పట్నాయక్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు ఇటీవల జరిగిన సాధారణ బదిలీలు లో భాగంగా విశాఖ ఏజెన్సీ ప్రాంతం భీమవరంలో ఏం.పి.హెచ్.ఈ. ఓ గా పనిచేస్తున్న ఈయనకు విశాఖ సిటీ కి బదిలీ అయింది, ఈ క్రమంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే మరో ఏడుగురు హెల్త్ సూపర్వైజర్లు వివిధ ప్రాంతాల నుంచి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేస్తున్న ఏడుగురు సూపర్వైజర్లకు వేర్వేరు ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. కొత్తగా జాయిన్ అయిన సబ్ యూనిట్ ఆఫీసర్ ను, హెల్త్ సూపర్వైజర్ లను సహచర సిబ్బంది కలిసి ప్రత్యేకంగా అభినందించారు.

# పర్యావరణాన్ని కాపాడండి

**-ప్రమాధ బాధితులకు హెచ్. పీ.సీ.ఎల్ భరోసా ఇవ్వాలి**

**- డివైడర్ నిర్మాణాలు పూర్తి చేసే వరకు జాగ్రత్తలు చేపట్టాలి**




ములగాడ (విజయభాను న్యూస్ ) : సింధియా నుండి గాజువాక ఆర్టీసీ డిపో వరకు ప్రధాన రహధారి డివైడర్ పునః నిర్మాణ జరిగేవరకు వాహనదారులకు, ప్రమాధ బాధితులకు హెచ్పీసీఎల్, ఎల్ అండ్ టి సంస్థ భరోసా ఇవ్వాలని, బాధితులకు పరిహారం, ఉద్యోగ ఉపాధి కల్పనకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పారిశ్రామిక ప్రాంతం జై భీమ్ బహుజన యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ( రి) నిరసన చేపట్టారు. బుధవారం హెచ్.పీ.సీ.ఎల్ పరిపాలన విభాగ ధ్వారం ( సీ )గేట్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు యూవీ రావు, అనపర్తి సైదా సుదర్శన్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం ప్రధాన రహదారి లో 3 కిలోమీటర్ల పొడవున డివైడర్ తొలగించటంతో ఈ రహదారిన అధిక శాతం మంది విద్యార్థులు, కార్మికులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తూ ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకే ఈ రహదారిన డివైడర్ పునః నిర్మాణ పనులు జరిగే వరకు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రమాద బాధితులు , వారి కుటుంబాలకు హెచ్పీసీల్, ఎల్ అండ్ టి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై బహిరంగంగా యాజమాన్యం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారుడు గుడాల బాబురావు, సభ్యులు పెయ్యిల సిద్ధార్థ, దోమాన షన్ముఖ, పిసిని ఇంద్రకుమార్, కిరణ్ కుమార్, డిజే.సాగర్, పి. అమర్నాథ్, మహ్మద్ అలీ, డొక్కాడహరి, రొబీన్ అధిక సంఖ్యలో స్థానిక నిరిద్యోగులు, యువత పాల్గొన్నారు.

# ఉపాధి పథకం కింద కాఫీ ప్లాంటేషన్ అనుమతించం

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కాఫీ ప్లాంటేషన్ కార్యకలాపాలను అనుమతించబోమని గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి రాజ్యసభలో స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని పాడేరు ప్రాంతంలో నిరుపేద గిరిజన రైతుల ప్రయోజనం కోసం ఉపాధి హామీ పథకం కింద కాఫీ ప్లాంటేషన్ అభివృద్ధికి ప్రభుత్వం అనుమతిస్తుందా అని వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా మంత్రి ఈ విషయం చెప్పారు. ఉపాధి హామీ పథకం అనేది డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే కార్యక్రమం. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల పేదలకు జీవనోపాధి భద్రత కల్పించాలన్నది ఉద్దేశం. ఈ పథకం కింద ప్రతి ఆర్థిక సంవత్సరంలో గ్రీమీణ పేదలకు వంద రోజులపాటు వేతనంతో కూడిన ఉపాధికి హామీ ఇవ్వడం జరుగుతుందని మంత్రి చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద తమ సొంత భూమిలో వ్యక్తిగత ఆస్తులు సృష్టించుకోవడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. అందులో భాగంగా భూమి అభివృద్ధి పనులు, సాగు చెరువుల తవ్వకం, వ్యవసాయ బావుల తవ్వకం, ఉద్యానవన పంటలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు, కోళ్ళు, మేకల షెడ్లు వంటి పనులను చేపట్టవచ్చని మంత్రి తెలిపారు.

# 64వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక : (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 64వార్డ్ పరిధిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేసారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడు తూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా కృషి చేస్తానని అన్నారు. జివిఎంసి నిధులు 45 లక్షలతో న్యూ దిబ్బపాలెం గ్రామంలో, చాకలి గడ్డ గ్రామంలో రూ 10.55 లక్షలతో సిసి రోడ్లకు కాలవలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరతగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించడమైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు, 64వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ(ఇన్చార్జి)ధర్మాల శ్రీనివాసరావు,కార్పొరేటర్ దల్లి గోవిందరావు,గ్రామ కుల పెద్ద కదిరి తాతారావు,గ్రామ కమిటీ పెద్దలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరి భూలోకరావు,కదిరి భవాని, కదిరి కొండతాత,కదిరి సత్యా నందం, పితాని అన్నవరం,పండునొల్లి, స్వామి, దిబ్బపాలెం గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## చట్టసభల్లో ఓబీసీలకు

# రిజర్వేషన్లు కల్పించాలి

జరగకపోతే రాజ్యాంగ సవరణకు అవకాశం ఉండదు కాబట్టి. జనాభా లెక్కలు తేలకుండా, రిజర్వేషన్లు కల్పించాలంటే సాధ్యం కాదు కాబట్టి, బీసీ జనగణన జరపాలని విజ్ఞప్తి చేశామన్నారు.

అదే విధంగా జ్యుడీషియరీలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరాం. ఎందుకంటే సుప్రీంకోర్టులో ఇప్పటి వరకు కేవలం 5గురు ఎస్సీలు మాత్రమే జడ్జీలుగా నియమితులయ్యారు. ఇంకా 14 హైకోర్టులలో ఈ 75 ఏళ్లలో ఒక ఎస్సీ జడ్జీ లేడు. ఇవన్నీ పార్లమెంటులో ప్రస్తావించడం జరిగింది. మెజిస్ట్రేట్ కోర్టు నుంచి ఆ రిజర్వేషన్లు అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు.

అమలాపురం నియోజకవర్గంలో కాకినాడ-అమలాపురం రోడ్. కత్తిపూడి దగ్గర మొదలు పెట్టి ద్రాక్షారామం, కోటిపల్లి మీదుగా అమలాపురం వరకు రహదారి నిర్మించాలని, అందుకోసం గోదావరిపై వంతెన నిర్మించాలని కోరాం. ఇంకా జొన్నాడ నుంచి రామచంద్రాపురం, మండపేట మీదుగా కాకినాడ వరకు రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ప్రధానిగారిని కోరాం.

ఇక ఆదర్శ గ్రామాలు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఏటా ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని వాటిలో కనీస సదుపాయాలు కల్పించే విధంగా డాక్టర్ జయప్రకాశ్నారాయణ్ జయంతి రోజున ప్రధానిగారు ఆ కార్యక్రమం మొదలుపెట్టినా, అమలు కావడం లేదు. గ్రామాలు ఎంపిక చేస్తున్నా, నిధులు మాత్రం మంజూరు చేయడం లేదు. ఈ విషయాన్ని కూడా ప్రధానిగారి దృష్టికి తీసుకెళ్లాం. అమలాపురం నియోజకవర్గంలోని దంగేర్ అనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి, పలు అభివృద్ధి పనుల కోసం రూ.7.79 కోట్ల నిధులు ఇవ్వాలని ప్రధానిగారికి విజ్ఞప్తి చేశాం.

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నా, ఇప్పటికీ బీసీలు ఎక్కడెక్కడ ఎంత మంది ఉన్నారు? వారి జీవన స్థితిగతులు ఏమిటన్నది స్పష్టంగా లేదు. నిజానికి దేశ వ్యాప్తంగా చూసినా దాదాపు సగం బీసీలు ఉన్నారు. కానీ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వారికి చెప్పుకోదగిన గుర్తింపు లేదు. కాబట్టి వారికి న్యాయం జరగాలంటే, తొలుత బీసీ జనగణన చేసి, రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రధానిని కొరమన్నారు.

వైయస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక బీసీలకు స్వర్ణయుగం కొనసాగుతోంది. అందుకు ఎన్నో ఉదాహరణలు. బీసీలు ఎంత మంది ఉన్నారనేది వివరాలు లేకపోయినా, వారికి తగిన గుర్తింపు ఇస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాతినిథ్యం కల్పించారు. ఆ విధంగా వారికి రాజకీయ ప్రాధాన్యం ఇచ్చి, గౌరవప్రదమైన గుర్తింపు ఇచ్చారు.

అంతే కాకుండా అనేక పథకాల ద్వారా కూడా బీసీలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నారు. డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో వివిధ పథకాల ద్వారా రాష్ట్రంలో ఇప్పటి వరకు బీసీలకు దాదాపు 4.74 కోట్ల ప్రయోజనాలు అందగా, ఆ విలువ రూ.86,144 కోట్లు.

ఆ విధంగా సీఎం వైయస్ జగన్ బీసీల అభ్యున్నతి కోసం పలు పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. అదే తరహాలో జాతీయ స్థాయిలో కూడా బీసీ కోసం వాటన్నింటినీ అమలు చేసేలా కేంద్రం తగిన నిర్ణయం తీసుకోవాలని వైయస్సార్సీపీ ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

## ఎస్.సి./ఎస్.టి. అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

చేస్తే బాధితులకు వెంటనే న్యాయం జరుగుతుందని తెలిపారు. హత్యకు గురయిన బాదితుల కుటుంబాల వారికి 12 మందికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామని, కేసులు సత్వర పరిష్కారం ద్వారా భాధితులకు అండగా నిలవాలని తెలిపారు. సర్కిల్ వారీగా పెండింగులో గల కేసులపై సమీక్ష నిర్వహించారు. 2011 నుండి పెండింగు గల కేసులను రెండు వారాలలో పరిష్కరించాలని, 2019 వరకు గల అన్ని కేసులపై వచ్చే సమావేశానికల్లా విచారణ పూర్తి చేయాలని తెలిపారు. ఎస్.సి./ఎస్.టి సెల్-1, సెల్-2 లలో కేసులు పెండింగు పై అసంతృప్తి వ్యక్తం చేసారు. వెంటనే విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. హైకోర్టులో స్టే ఆర్డరు గల కేసులలో స్టే వెకేట్ చేయించి, కేసులు త్వరగా క్లోజ్ చెయ్యాలన్నారు. కుల దృవీకరణ పత్రం, హైకోర్టు స్టే తదతర కారణాలతో పెండింగులో గల కేసులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విచారణలో గల కేసులలో వెంటనే విచారణ పూర్తి చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత మూడు నెలలో 41 మంది బాధితులకు అరవై తొమ్మిది లక్షల యాబది వేల రూపాయలు ధన సహాయం అందించినట్లు తెలిపారు. కేసులను వెంటనే విచారణ జరుపుటద్వారా, పూర్తి చేయుట ద్వారా బాధితులను ఆదుకొనుటకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కమిటి సభ్యులు లేవనెత్తిన పలు సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివియంసి కమీషనరు లక్ష్మీశ, ఎస్.పి.కృష్ణారావు, పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు,సాంఘిక సంక్షేమశాఖ డి.డి. రమణమూర్తి, కమిటీసభ్యులు, ఇతరు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లాలకు కేబినెట్ ఆమోదం..

ఉయ్యూరు, తిరువూరు, నందిగామ, బాపట్ల, చీరాల, సత్తెనపల్లి, ఆత్మకూరు, డోన్, గుంతకల్, ధర్మవరం, పుట్టపర్తి, రాయచోటి, పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 6వ తేదీన వాలంటీర్ల సేవలకు సత్కారంతో పాటు ఏప్రిల్ 8వ వసతి దీవెన కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభిస్తారు.

ఒక చెక్లిస్టు కూడా తయారుచేశామని తెలిపిన అధికారులు. కొత్త జిల్లాలకు సంబంధించి నూతన వెబ్సైట్లు, కొత్త యంత్రాంగాలు ఏర్పాటవుతున్నందున వాటికి అనుగుణంగా ప్రస్తుతం ప్రభుత్వం వినియోగిస్తున్న సాఫ్ట్వేర్లో మార్పులు చేర్పులు.. తదితర కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయని తెలిపిన అధికారులు. అలాగే కొత్త జిల్లాల సమాచారంతో కూడిన హ్యాండ్ బుక్స్ కూడా తయారు చేసినట్టు వెల్లడించిన అధికారులు. కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారుల కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాలను ఖరారుచేశామని తెలిపిన అధికారులు. సాధ్యమైనంత వరకూ ప్రభుత్వ భవనాలను ఎంపిక చేశామని, లేనిచోట ప్రైవేటు భవనాలను అద్దె ప్రాతిపదికిన తీసుకున్నామని తెలిపిన అధికారులు

### సీఎం ఆదేశాలు..

- సుస్థిర ఆర్థిక ప్రగతికోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను కొత్త జిల్లాలతో అనుసంధానం చేయాలని సీఎం ఆదేశాలు - కొత్త జిల్లాల్లో పరిపాలనా సముదాయాల నిర్మాణాలకోసం అనువైన స్థలాల ఎంపికను పూర్తిచేయాలి - కనీసంగా 15 ఎకరాల స్థలం ఉండేలా చూసుకోవాలి

-కలెక్టర్తోపాటు, జిల్లా పోలీసు అధికారి కార్యాలయాలన్నీ కూడా ఒకే సముదాయంలో ఉండేలా చూసుకోవాలి

-అంతేకాకుండా వీరి క్యాంపు కార్యాలయాలు కూడా అదే ప్రాంగణంలో ఉండేలా తగిన ప్లాన్ను ఎంపిక చేసుకోవాలి

-ఈ భవనాలకోసం మంచి డిజైన్లను ఎంపిక చేసుకోవాలి

-పదికాలాలు గుర్తుండేలా భవనాల నిర్మాణం ఉండాలి

-ప్రస్తుతం అద్దె భవనాలు తీసుకున్న జిల్లాల్లో.. కొత్త భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి: అధికారులకు స్పష్టం చేసిన సీఎం

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, డీజీపీ కే వి రాజేంద్రనాథ్ రెడ్డి, సీసీఎల్ఏ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, జీఏడీ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్కుమార్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, ఐటీ ముఖ్యకార్యదర్శి జి జయలక్ష్మి, ప్లానింగ్ సెక్రటరీ వి విజయకుమార్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గెడ్డలలో పూడికలను తొలగించండి

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ*




అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : గెడ్డలలో పూడికలు తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ అధికారులను ఆదేశించారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-5, 42వ వార్డు పరిధిలోని న్యూ కోలనీ, రైల్వే న్యూ కోలనీ, టిఎస్ఎన్ కోలనీ, వెంకటపతిరాజు నగర్, జగన్నాధపురం తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతితో కలసి పర్యటించారు. ముందుగా వార్డు కార్పొరేటర్ వార్డు సమస్యలను తెలిపారు. ఇందిరా కోలనీ భూగర్భ డ్రైనేజిని అనుసంధానం చేయాలని, త్రాగు నీరు, రోడ్లు సౌకర్యం కల్పించాలని, వెంకటపతి రాజు నగర్లో గెడ్డకు ర్యాంపు లేనందున కార్మికులచే గెడ్డలను శుభ్రం చేయించాలని, కెఎన్ఎం హై స్కూల్ లో మరుగుదొడ్డి నిర్మించాలని, వార్డులో రోడ్లు, కాలువల మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారని, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు.

అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో పాల్గొని ప్లాస్టిక్ ను విడనాడి, గుడ్డ సంచులను వాడాలని, తడి-పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయరాదని, నగరంలో మలమూత్ర విసర్జన చేయరాదని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలలో, విద్యార్థులలో స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో భాగంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ల గూర్చి అవగాహన కల్పించి వారిచే ఫీడ్ బ్యాక్ లు చేయించాలని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యూజర్ చార్జీలు వసూలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని పరిసరాలు పొడిగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నిబద్ధతతో పనిన్చేస్తున్న ముగ్గురు పారిశుధ్య కార్మికులకు సన్మానించారు.

ఈ పర్యటనలో జోన్-5 జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, సెక్రటరి ఎం.వి.డి. ఫణిరాం, ఎసిపి అరుణ వల్లి, కార్యనిర్వాహక ఇంజినీరు చిరంజీవి, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, సహాయక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య కార్మికులు, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఇగ్నో బిఎస్సీ నర్సింగ్ మరియు బి.ఇ.డి ప్రవేశ పరీక్షల ప్రకటన

- జనవరి 2022 విద్యాసంవత్సరానికి ప్రవేశ పరీక్షలు
- ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 17, 2022

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2022 నుండి ప్రారంభమయ్యే బిఎస్సీ నర్సింగ్ (పోస్ట్ బేసిక్) మరియు బి.ఇ.డి. కోర్సులలో ప్రవేశాలకు ప్రకటన జారీ చేసింది. జనవరి2022 సెషన్?లో ప్రారంభమయ్యే ఈ కోర్సుల ప్రవేశ పరీక్ష దేశంలోని వివిధ పట్టణాలలో, నగరాలలో జరుగుతుంది. ఈ ప్రవేశ పరీక్షల కోసం దరఖాస్తుల స్వీకరణ ఆన్లైన్లో ప్రారంభ మయింది. ప్రవేశ పరీక్షలు రాయగోరే విద్యార్థులు ఈ కింది లింకులద్వారా ధరఖాస్తుల్ని నింపి సంబంధిత ఫీజును ఆన్లైన్ ద్వారా చెల్లించాలి. ఆనలైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 17, 2022. ఆన్లైన్ దరఖాస్తులకి సంబంధించిన లింకులు, కోర్సుల అర్హతలు, ఇతర వివరాలు ఇగ్నో వెబ్‌సైట్ హెూమ్ పేజిలో కూడా ఇవ్వ బడ్డాయి.

బిఎస్సి నర్సింగ్ పరీక్షకు దరఖాస్తు చేయాల్సిన లింకు:

ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, చివర తేదీకి ముందుగానే ధరఖాస్తుల్ని సమర్పించాలని కోరుతున్నాము. ఈ కోర్సులకి సంబంధించిన అర్హతలు, ఇతర వివరాలు ఇగ్నో వెబ్?సైట్? ద్వారాగానీ, ఎంవిపి కాలనీ లోని ఇగ్నో ప్రాంతీయ కేంద్ర కార్యాలయాన్ని సంప్రదించిగానీ తెలుసుకోవచ్చు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



గొలుగొండ (విజయభాను న్యూస్) కొత్త మల్లంపేట సమీప పొలాల్లో గత కొంత కాలంగా ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని కొత్త మల్లంపేట పంచాయతీ సర్పంచ్ పోలిరెడ్డి రాజుబాబు అన్నారు. ట్రాన్స్‌పార్మర్ కలిగి ఉన్న విద్యుత్ స్తంభం కూలి పోయే పరిస్థితిలో ఉందన్నారు. కొద్దిపాటి గాలివేసినా స్తంభం కూలి ట్రాన్స్‌పార్మర్ కిందపడి పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. దీనిపై ఎన్నిసార్లు విద్యుత్‌శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ చూపి ట్రాన్స్‌పార్మర్ కలిగి ఉన్న స్తంభాన్ని సరి చేయాలని సర్పంచ్ రాజుబాబు కోరారు.

# అప్పన్న హుండీ లెక్కింపు

## 1 కోటి 5 లక్షల 13వేల ఆదాయం



సింహాచలం(విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో హుండీ ల లెక్కింపు కార్య క్రమం సోమవరంనాడు ఆలయ ఈఓ వి‌ఎంవి సూర్యకళ ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి 16రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 5 లక్షల 13 వేల 784 రూపాయలు సమర్పించ గా బంగారం 0.065.170 గ్రాములు వెండి 7 కేజీ ల 300 గ్రాములు పలు దేశాలకు చెందిన కరెన్సీ భక్తులు సమర్పించారు.

ఈ హుండీ లెక్కింపు కార్య క్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న స్వామికి విజయలక్ష్మి డైమండ్స్ ముత్యాల తలంబ్రాలు వితరణ



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి వార్షిక కళ్యాణంనకు స్వామివారి అమ్మవార్లకు ముత్యాల తలంబ్రాలకు శ్రీ విజయలక్ష్మి డైమండ్స్ ద్వారకా నగర్ విశాఖపట్నం నకు. చెందిన వి. శివశంకర్ రాజు శ్రీమతి వరలక్ష్మి దంపతులు ముత్యాల తలంబ్రాలు 5 కేజీలు ఈవో. ఎంవి సూర్య కళ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు స్థానాచార్యులు టి పి రాజగోపాల్. హావల్దర్ రాజగోపాల్ చేతుల మీదుగా మంచి ముత్యాలు బహుకరించగా వీరికి అధికారులు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# రాజ్యాంగ షెడ్యూల్డ్ తెగల ఆర్డర్ సవరణ బిల్లుపై ఎంపీ మాధవి ప్రస్తావన

కొయ్యూరు (విజయభాను న్యూస్) : రాజ్యాంగం షెడ్యూల్డ్ తెగల ఆర్డర్ సవరణ బిల్లు 2022పై అరకు ఎంపి గొడ్డేటి మాధవి పార్లమెంట్‌లో ప్రస్తావించారు. గిరిజనుల స్థితిగతులపై నేటి భారతదేశంలో వారి యొక్క మనుగడ, ఆర్థిక మరియు సామాజిక పెంపుదలపై పలు సలహాలు, సూచనలు చేశారు. నేడు మన భారతదేశం ఆజాదికా అమృత మహోత్సవ పేరుతో వేడుకలు జరుపుకుంటున్న స్వతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న నేటికీ గిరిజనులను అణగారిన వర్గాలుగా పరిగణించబడుతున్నరని వారిని ఆర్థికంగా సామాజికంగా మెరుగుపరిచే దిశగా రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్స్ 15, 16, 46,330, 332, 335, 342తో వారికి విద్య, ఉద్యోగల కొరకు రక్షణ కల్పించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుందని, కాబట్టిపైన తెలిపిన రాజ్యాంగం కల్పించిన హక్కులను పటిష్ఠంగా పర్యవేక్షించి దేశ అభివృద్ధిలో సహకరించాలని సూచించారు.

కరోనా మహమ్మారి వలన లాక్ డౌన్‌లో గిరిజన మహిళలు, పురుషులు ఉద్యోగపరంగా, ఆరోగ్య పరంగా, వసతుల పరంగా విద్యార్థులు విద్యకు దూరంగా, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ఇలా అనేక విషయాలకు తీవ్ర మనోవేదనకు ఆర్థిక లోటుకు గురికావడం జరిగిందని తెలిపారు. ఎన్నో సర్వేలు, గణాంకాలు అధిక శాతం గిరిజనులు సరైన పౌష్టికాహారం లేక అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. దీన్ని అధిగమించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమిష్టిగా కలిసి పని చేసి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరిచేందుకు, పోషకాహారాలు అందజేసే విధంగా కృషి చేయాల్సిన అవశ్యత ఎంతైనా ఉందన్నారు. గిరిజనులకు మరింత ఉన్నతమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని, కానీ ఆంధ్రప్రదేశ్లో 28 ఈఎమ్ఆర్ఎస్ మంజూరు అయ్యాయని, అందులోనూ అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 విశాఖపట్నం జిల్లాలో 2, తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నాయని అవి నేటికి కార్యకలాపాలకు నోచుకోలేదని సభ ద్వారా కేంద్ర గిరిజన శాఖ మంత్రికి తెలియజేశారు. ఆర్టికల్ 275(1) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్టానికి రావాల్సిన నిధులు క్రమేపీ తగ్గించుకుంటూ వస్తున్నారని తద్వారా గిరిజనులకు అందవలసిన ప్రోత్సాహకాలకు అంతరాయం కలుగుతుందని సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఇటీవలే ఆంధ్ర ప్రదేశ్ రాష్టంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఎస్టీ సబ్ ప్లాన్ కి రూపాయిలు 6,145 కోట్లు కేటాయించిందని కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటే గిరిజనులు మరింత అభివృద్ధిలో ముందజలో ఉంటారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మహిళలపై ఎంతో నమ్మకంతో అరకు పార్లమెంట్ నుంచి నన్ను అదేవిధంగా ఉప ముఖ్యమంత్రిగా గిరిజన తెగకు చెందిన మహిళను నియమించి గిరిజనుల అభివృద్ధికై ఎంతో కృషి చేస్తున్నారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కేంద్ర ప్రభుత్వం తమ వంతు సహాయ సహకారాలు అందజేయాల్సిందిగా సభ ద్వారా కోరారు.



పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ఎంపీ మాధవి

# వరకట్న వేధింపులు తాళలేక వివాహిత అత్మహత్య





పరవాడ (విజయభాను న్యూస్) : వరకట్న వేధింపులు తాళలేక వివాహిత అత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం పరవాడ మండలం వాడచీపురపల్లి పంచా యితీ పరిధిలో చోటు చేసికుంది. దీనికీ సంబందించి పరవాడ పోలీసులు తెలిపిన వివ రాలు ప్రకారం పోలవరపు వసంత(21) సంవత్సరాలు అమె భర్త పి.మూర్తి గత ఐదేళ్ళ క్రిందట వివాహం చేసుకున్నారు. వీళ్ళకు ఇద్దరు అడపిల్లలు పెదపాప గ్రీష్మణ(2) చినపాప ప్రేమశ్రీ(1) కలరు..గత కొంత కాలంగా వరకట్నం కొసం అమె భర్త పి.మూర్తీ మరియు వాళ్ళ అత్త ,మామలు వేదిస్తున్నారు అని ఈవేదింపులు తాళలేక తన కూతురు పి.వసంత(21) అత్మహత్య చేసుకుంది అని మృతురాలు తండ్రీ పార్ధసారధి ఇచ్చిన పిర్యాదు మేరకు పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు అద్వర్యంలో ఎస్ పి.రమేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనా స్ధలాన్ని పరవాడ తహశీల్దార్ బి.వి. రాణి సందర్శించి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరము మృతి దేహన్ని పోస్టుమర్టం నిమిత్తం కెజిహెచ్ కు తరిలించారు.

# లగిసపల్లి లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పంఎణీ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి





పాడేరు :(విజయభాను) మండలం లోని లగిశపల్లి పంచాయితీ గ్రామ సచివాలయం వద్ద స్థానిక శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై పట్టాలు పంపిణి చేశారు.గిరిజన రైతులకు అటవీ హక్కుల పత్రాలు ఆమె చేతులు మీదుగా అందజేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పాడేరు మండలంలో నేటికి 7 దశలలో 3696 మంది రైతులకు 5795 ఎకరాలు పంచిపెట్టా మని అన్నారు . రైతులకు ఇంత పెద్ద ఎత్తున అటవీహక్కుల పత్రాలు అందజేసింది మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, తరువాత తనయుడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్.పి.పి సొనారి రత్నకుమారి, వైస్.ఎమ్.పి.పి కుంతూరు కనకాలమ్మ, లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, ఎమ్.పి.టి.సి లకే రామక్రిష్ణ పాత్రుడు సీనియర్ నాయకులు ఎస్.విరమణ, కన్నా పాత్రుడు ఇతర ఎమ్.పి.టి.సి సర్పంచులు, పాడేరు తహసిల్దార్ ప్రకాష్ రావు , ఆర్.ఐ రమణ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రచ్చబండ నిర్మాణానికి భూ పూజ



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని పెదలబుడు పంచాయతీ లిట్టిగుడ గ్రామంలో రచ్చబండ నిర్మాణానికి సర్పంచ్ పెట్టెలి దాసుబాబు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసు బాబు మాట్లాడుతూ లిటిగుగూడ.గూడగ్రామంలో. గిరిజన సాంప్రదాయ ఆచార బద్ధంగా గిరిజనులు నిర్వర్తించే దేవతగా భావించి ఆ ప్రాంతంలో రచ్చబండ నిర్మాణం చేయాలని స్థానికుల వినతి మేరకు పనులు ప్రారంభించినట్టు దాసుబాబు పేర్కొన్నారు. పంచాయతీలో ఉన్న జనరల్ ఫండ్ నుంచి నిధులను ఈ నిర్మాణానికి కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భీంరాజు, వార్డు సభ్యులు ఎల్ బీ కిరణ్‌కుమార్, చందు, ఆర్కే, త్రినాథ్, మాజీ ఎంపీటీసీ కుమార్, మాజీ వార్డు సభ్యుడు డొంబు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, మాజీ వార్డు సభ్యుడు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## విగ్రహారాధన, అవతారతత్వం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# చంద్రబాబు పాపాలకు పరిహారం లేదు

- ప్రపంచ మేధావులను ఆకట్టుకున్న జగన్ పాలనాదక్షత
- హార్టికల్చర్ హబ్ గా ఏపీ
- రూ 1500 కోట్ల భారీ పెట్టుబడి తో కొప్పర్తిలో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్
- వరుసగా రెండో ఏడాది వాలంటీర్లకు సత్కారం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



అమరావతి /విశాఖపట్నం(విజయభాను న్యూస్): ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ నుంచి ఆయననే బహిష్కరించి, పార్టీ బ్యాంకు డిపాజిట్లు సహా ఆస్తులూ కొట్టేసి కోలుకోలేనంతగా దెబ్బతీసిన చంద్రబాబు, నేడు ఆవిర్భావ దినోత్సవం పేరిట ఆయన ఫోటో కి దండేసి దండాలు పెడుతున్నాడని, ఎన్ని చేసినా చంద్రబాబు పాపాలకు పరిహారం లేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. అదోక అనివార్య, చారిత్రక అవసరం అన్నట్లు 'పచ్చ మీడియా. చెప్పుకొచ్చిందని అన్నారు. వెన్నుపోటుకు గురై గుండెలు పగిలేలా క్షోభిస్తున్న ఎన్టీఆర్ ను చనిపోయేంత వరకు చంద్రబాబు వదిలిపెట్టలేదని, ఎన్టీఆర్ కు నైతిక విలువలు లేవని, స్త్రీ లోలుడని, అతని అవసరం రాష్ట్రానికి, పార్టీకి లేదంటూ ఘోరంగా అవమానించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎన్టీఆర్ ను గౌరవించి సీఎం జగన్ రాష్టంలో ఒక జిల్లాకు ఆయన పేరు పెడితే దానికి సైతం చంద్రబాబు ఓర్వలేక పోతున్నాడని అన్నారు. సీఎం జగన్ పరిపాలనా దక్షత ప్రపంచ మేధావులను సైతం ఆకట్టుకుంటుందని ఈ మేరకు సుస్థిర ఆర్థిక ప్రగతి లక్ష్యాల వైపు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని నోబెల్ బహుమతి గ్రహీత, ఎంఐటీ ప్రొఫెసర్, ప్రపంచ ప్రఖ్యాత ఆర్థికవేత్త ఎస్తర్ డుఫ్లో ప్రశంసించారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న పథకాలు బాగున్నాయని ప్రశంసించారని అన్నారు.. సీఎం జగన్ దార్శనికత, పరిజ్ఞానం తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఉద్యాన పంటల సాగులో ఏపీ దేశంలోనే ముందంజలో ఉందని. రెండేళ్ళుగా ప్రతి జిల్లాలోనూ వెయ్యి నుంచి 2 వేల హెక్టార్లలో కొత్తగా పంటలు వేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల హెక్టార్లలో 138 రకాల పండ్లు, కూరగాయలు, పూల పంటలు మెదలగు ఉద్యానవన పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా కొప్పర్తి ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో రూ.1500 కోట్ల భారీ పెట్టుబడి తో మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముల్క్ హోల్డింగ్స్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చిందని తద్వారా ప్రత్యక్షంగా వెయ్యి మందికి, పరోక్షంగా మరో 2 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. ప్రతి నెలా పింఛన్ డబ్బులతో సహా వివిధ రకాల ప్రభుత్వ సేవలను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరవేస్తున్న వలంటీర్లను వరుసగా రెండో ఏడాది కూడా సత్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని. వలంటీర్ల సన్మాన కార్యక్రమాన్ని ఏప్రిల్ 4న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని అన్నారు. 2.33 లక్షల మంది వలంటీర్లకు నగదు బహుమతులు, బ్యాడ్జి, సర్టిఫికెట్లు వంటి మూడు రకాల అవార్డులతో సత్కరించనున్నారని అన్నారు. 875 మందికి సేవా వజ్ర, 4136 మందికి సేవారత్న, 228322 మందికి సేవా మిత్ర అవార్డులు ప్రదానం చేయనున్నారని అన్నారు.

# కుటుంబ ఆత్మీయ కలయిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల





విశాఖపట్నం (విజయభాను న్యూస్): స్థానిక ఆశీల్ మెట్ట-3 సి.బి.ఎస్.ఈ పాఠశాల నందు కుటుంబ ఆత్మీయ కలయిక ఉత్సవాలను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల పట్ల భావోద్వేగాలకు గురవుతూ కమ్మనైన గీతాలను ఆలపించారు.తమ తల్లిదండ్రుల మీద ప్రేమను తెలియజేస్తూ చక్కని ఉపన్యాసాలను ఇచ్చారు. ఈ ఉత్సవానికి హాజరైన తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు మానవీయ విలువలను కూడా నేర్పిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటినుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలు, గౌరవమర్యాదలు,కలిగి ఉండాలని, కుటుంబం ప్రాధాన్యత గుర్తించి,తల్లిదండ్రులకు సహాయం చేయాలని,క్రమశిక్షణతో మెలగాలని, ఏకాగ్రతతో బాగా చదువుకొని తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతులు పెంపొందించేవిధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎమ్ ఎం.వి.సురేష్ మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క గొప్పదనాన్ని గురించి వివరించారు. విశాఖ రీజినల్ ఇంచార్జ్ వై. ఆశి బాబు,జోనల్ అకడమిక్ కో- ఆర్డినేటర్ ఎల్ .రాజేష్,డీన్ వి. రామారావు, సి-ఇన్చార్జ్ బి.భూషణ్ తదితర ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## కవి సమయం

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవనానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

... కవిత రచన
సి. ప్రతాప్


## పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి : చతుర్దశి ప.12.23; పూర్వాభాద్ర ఉ.10.38; రా.వ.8.16ల 9.52.

గురువారం 31-03-2022

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టుకుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కానుకలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. c **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.
e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్నిహితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** :కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పకపోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాలనిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు.

# రసరమ్యం...రాఘవేంద్ర చరితం



శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయనా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రిత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్తప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్రదాయం కూడా సమర్థిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘవేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్థిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్నభట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లిదండ్రులుపెట్టిన పేరు వెంకటనాధుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాధునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాధుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.

సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా

## సంకీర్తన

ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞాపాటవాలకు ఆశ్చర్యపోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకటనాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధీ గురువైన సుధీంద్ర యతీంద్రులను బాగా ఆకర్షించాయి.వయోభారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాధుని ఒకరోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది. రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయటపెట్టాడు. తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకటనాథుడు. గురువుగారి కోరికను తీర్చలేకపోతున్నందుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరుకున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.

# పిలిస్తే పలికే నాయకుడు చింతకాయల

**- అవినీతికి తోవలేదు..అభివృద్ధి అగలేదు**

**- సేవలోని, పంచాయితీ అభివృద్ధి లోని అయనకు అయనే సాటి**

**- మచ్చలేని నాయకుడుగా ప్రజలు మనసులో ప్రత్యేక స్ధానం**



పరవాడ (విజయభాను న్యూస్) : సేవకు నిదర్శనము అన్యాయానికి సింహస్వప్నంలా ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు తమ పదవి బాద్యతలు నిర్వర్తిస్థున్నారు అనడములోఎటువంటి సందేహం లేదు. పిలిస్తే పలికే నాయకుడుగా అపదంటే నేనున్నానంటు భరోసా ఇచ్చే నాయకుడు,ఎటువంటీ సహయానికైనా వెనుకాడకుండా సహయం చేసే చేతికి ఎముకలేని నాయకుడుగా ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ డా''చింతకాయల సుజాత ముత్యాలు పేరు తెచ్చుకున్నారు అని పలువురు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. సర్పంచ్ గా గెలిపోందిన సంవత్సరకాలంలోనే పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీని అభివృద్ధికి కేరాఫ్ గా తీర్చిదిద్దారు.ఈసంవత్సర కాలంలో సుమారు ఒక కోటి అరవై లక్షలరూపాయాలుతో పలు అభివృద్ధికార్యక్సమాలు(సచివాలయం, సిసి రోడ్లు, సిసి డ్రైనేజిలు) తథితరఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇవే కాకుండా గడిచిన కరోనా వంటి విపత్కర సమయంలో నిత్యవసర సరుకులును పంపిణీ చేసి పంచాయితీ ప్రజల మనస్సులో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.ఇటీవలే తమ సొంత నిదులుతో ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీ ప్రజలకు 400మందికి మత్స కార్మికులుకు కుటుంబ భీమా భద్రతా ఇన్సూరెన్స్ ను కల్పించారు. అలాగే విద్యా భివృద్దే గ్రామాభివృద్ధి అనే నినాదంతో ముత్యాలమ్మపాలెం స్కూల్ లో పదీవో తరగతి చదువుచున్న విద్యార్థులు అందరూ రానున్న పబ్లిక్ పరిక్షలో శతిశాతం ఉత్తీర్ణత సాదించాలానీ ఉద్దేశ్యంతో సర్పంచ్ డా''చింతకాయల సుజాత ముత్యాలు అర్థిక సహయంతో విద్యార్థులుకు డీసిఇబి స్టడీ మెటీరియల్స్ ను కోనుగోలు చేసి విద్యార్థులుకు అందజేసారు.అయన సేవా కార్యక్రమంలో బాగమే ఇలా చెప్పుకుంటూ పోతే ఒక పుస్తకమే రాయవచ్చు...వీరే చేసే సేవలు పట్ల ముత్యాలమ్మపాలెం ప్రజలు సర్పంచ్ సుజాత ముత్యాలుకు ప్రశంసల జల్లు కురిపించారు.స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సహకారముతో పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ మరియు పరవాడ జడ్పిటిసి పి యస్ రాజు సౌరధ్యంలో ముత్యాలమ్మపాలెం పంచాయితీ అభివృద్ధివైపు పయనిస్తుంది అన్నారు.వీరు అందరికీ సర్పంచ్ చింత కాయల ప్రత్యేక ధన్యవాదములు తెలియ పరిచారు.

# ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

మాకవరపాలెం, (విజయభాను న్యూస్) : ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్విని యోగం చేసుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సూచించారు. బుధవారం జరిగిన పోషణ్ అభియాన్, పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మాకవరపాలెంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పౌష్టికాహారం గురించి అంగన్వాడీ కార్యకర్తలు తప్పకుండా అందరికీ అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ ఏ ఆహార పదార్థాల ద్వారా రక్త వఅద్ధి జరుగుతుందో అవగాహన పెంచు కోవాలన్నారు. పేద మధ్యతరగతి ప్రజలే అంగన్వాడీ కేంద్రాలపై ఆధార పడతారని, గర్భిణీ అని తెలిసిన నాటి నుండి బిడ్డ పుట్టేంత వరకు వారికి తగిన అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, ఎంపిడిఒ అరుణశ్రీ, తహశీల్దార్ జానకమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాఠశాలలకు

## ఒంటి పూట బడులు మాత్రమే నిర్వహించండి

## -సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొందు సీతారాం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలు,అన్ని యాజ మాన్యాలు పరిధిలో నిర్వహించే పాఠశాలల్లో వేసవి ఎండల ఉదృతి దృష్ట్యా ఒంటి పూట బడులు మాత్రమే నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి,విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ల దృష్టికి లేఖల రూపంలో తీసుకెళ్లి నట్టు చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్)రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొందు సీతారాం తెలిపారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని పాఠశాలల్లో వేసవి ఎండల వేడిమికి పిల్లలు ఉక్కపోతతో వడ దెబ్బకు గురయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు,ఇటువంటి పరిణామాల్లో దాదాపు 30 నుండి 40 శాతం మేరకు మరణాలు సంభవించే అవకాశాలు ఉండొచ్చన్న పిల్లల వైద్యుల ముందస్తు సూచనలు,సలహాలు పరిగణలోనికి తీసుకోవాలని కోరినట్టు చెప్పారు.పిల్లలు ఎక్కువ ఎండల తీవ్రతను ఎదుర్కొన్నట్టయితే ఆకస్మికంగా హృదయ స్పందనల్లో ఏర్పడే మార్పులు వల్ల మెదడులోని భాగాలు త్వరితగతిన సమతౌల్యతను కోల్పోయే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారని అన్నారు,దీని ఫలితంగా శరీరం అదుపుతప్పి సకాలంలో వారికి వైద్యం అందించకుంటే నాడి వేగంగా కొట్టుకొని మెదడు స్వాధీనం తప్పి కోమాలోకి వెళ్లి కొన్ని క్షణాల్లో ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు సూచనలు చేస్తున్నారని అన్నారు.

# పెనుగొండ పట్టణ వాసులకు చేరువలో రిలయన్స్ 'ట్రెండ్స్'

పెనుగొండ: భారతదేశంలో అతి పెద్ద మరియు వేగంగా వృద్ధి చెందుతున్న అప్పారెల్ మరియు యాక్ససరీస్ ప్రత్యేక చెయిన్ రిలయన్స్ 'ట్రెండ్స్' పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ పట్టణంలో తమ నూతన స్టోర్ ని ప్రారంభించింది. 5338 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ పెనుగొండ ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉంది. ఈ పట్టణానికి చెందిన కస్టమర్లు... సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడవచ్చు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ కింద రూ. 3499 షాపింగ్ చేస్తే రూ. 199 కే ఉత్తేజభరితమైన బహుమతి పొందవచ్చు. అంతే కాదు రూ. 2999 కొనుగోలు పై వినియోగదారులు రూ. 3000 విలువ గల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారు.

# పుదుచ్చేరి 5 నెలల మధ్యంతర బడ్జెట్

## 3,162 కోట్లు

యానాం, (విజయభాను న్యూస్): కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీలో ఐదు నెలల ఖర్చులకు సంబంధించి ఆర్థిక మంత్రి హోదాలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్ రంగస్వామి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు కేంద్రం హెూం శాఖ నుండి పూర్తిస్థాయి బడ్జెట్ అనుమతులు రాకపోవడంతో శాఖాపరమైన వేతనాలు, సంక్షేమాలు తదితర వాటికి సంబంధించి ఐదు నెలల బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం జరిగింది.పలు ప్రతిపక్ష పార్టీలు బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు

# చెత్త పన్ను వసూలు విధానం

## గత ప్రభుత్వ హాయాంలోనే ప్రవేశపెట్టడం జరిగింది

## 39వ వార్డు కార్పొరేటర్ సాదిక్



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): విశాఖ జీవిఎంసీ పరిదిలో అమలుకు సిద్దమవుతున్న చెత్త పన్ను వసూలు విదానం గత ప్రభుత్వ హాయాంలోనే ప్రవేశపెట్టడం జరిగిందని 39వ వార్డు కార్పోరేటర్ సాదిక్ స్పష్టం చేశారు.దీన్ని గ్రహించన టిడిపి కార్పొరేటర్లు కావాలనే ప్రభుత్వ విదానాలపై వ్యక్తిరేత వచ్చే విదంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హాయాంలో అప్పటి టిడిపి ప్రభుత్వం 348 జీవోను 2018లో తీసుకొని వస్తే ప్రత్యేక అధికారి తీర్మానం కూడా చేశారని అన్నారు.కాని వీటిని గుర్తించని టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ కావాలనే వైసీపీపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా పారిశుధ్య కార్మికుల లోటు ఉందని చెబుతున్న ఆయన గతంలో ఎందుకు నియామకాలు చెయ్యలేదని ప్రశ్నించారు.

# చిట్టివలస ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎండిఎం జిల్లా కోఆర్డినేటర్

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మధ్యాహ్న భోజన పథకం మరియు మరుగుదొడ్ల నిర్వహణ నిధి జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ బుధవారం సందర్శించారు. ముందుగా ఆయన పాఠశాలలో పరిశుభ్రత, వాక్సినేషన్ కార్యక్రమం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలను నిశితంగా పరశీలించారు. అనంతరం మధ్యాహ్నం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. ఈ సందర్భం గా పాఠశాలలో వివిధ కార్యక్రమాల నిర్వహణ తీరు పై సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పొట్నూరు మురళీమోహన్ రావు, ఉపాధ్యాయులు పి.కృష్ణ ప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసాగా మాకవరపాలెం

## మండల పరిషత్ సమావేశం





మాకవరపాలెం (విజయభాను న్యూస్): బుధవారం మాకవరపాలెం మండల సర్వసభ్య సమావేశం రసాబాసాగా జరిగింది. ఎంపిపి రుత్తల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ప్రారంభంలోనే టీడీపీకి చెందిన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అభివృద్ధి కార్య క్రమాల్లో వివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. దీంతో సమా వేశంలో గందరగోళ వాతావరణం నెలకొంది. మాక వరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని, ఏ ముఖ్య సమావేశాలకు ఆహ్వానించడం లేదని, టీడీపీ పంచాయతీలను అభివృద్ధి చేయడంలో వివక్ష చూపు తున్నారని సభలో గళమెత్తారు. దీంతో వైస్ ఎంపిపి రుత్తల లక్ష్మీకి మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషకు ఒకింత వాగ్వివాదం జరిగింది.

అనంతరం సభలో పలు శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో...

ఎంపిడిఒ అరుణశ్రీ, తహశీల్దార్ రాణీఅమ్మాజి, వైస్ ఎంపిపిలు రుత్తల లక్ష్మీ, రాజారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 35వవార్డులో పలు సమస్యలను పరిష్కరించిన

## 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): 35 వ వార్డు అభివృద్ధిలో భాగంగా గత కొన్నేళ్లగా నిరుపయోగంగా పడిఉన్న వెలంపేట సులబ్ కాంప్లెక్స్ వాడుక లేక ప్రజలందరూ కూడా కాంప్లెక్స్ లేక ఇబ్బంది పడుతూన్నారు సమస్యను స్థానిక మన 35 వ వార్డు ప్రజా ప్రతినిధి విలూరు భాస్కర రావు వారి కి తెలియజేయగా సమస్యపై వెంటనే స్పందించిన మన కార్పొరేటర్ సమస్యను పరిష్కారం దిశగా సుమారు, పది లక్షల నిధులు కేటాయించి అభివృద్ధిలో కేటా యింపు చేసి సులబ్ కాంప్లెక్స్ మరమ్మతులు చేసి సులాబ్ కాంప్లెక్స్ వాడుకలోకి వచ్చే విధంగా పనులు ప్రారంభం చేయడం జరిగినది మాట్లాడుతూ గడిచిన ప్రభుత్వాలు గాని పాలకొల్లు గాని సమస్యలతో ప్రజలను ఇబ్బంది పెట్టేవారు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కారం చేస్తూ ఆంధ్రా ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ముందుకు తీసుకు పోతూ రాబోయే నాలుగు సంవత్స రాలు కూడా అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి 35 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని హర్షం వ్యక్తం చేశారు సదా మీ సేవలో 35 మీ సేవకుడు మీ సోదరుడు విల్లురి భాస్కర రావు 35 వ వార్డు కార్పొరేటర్ జివిఎంి ఆర్ పౌండేషన్ చైర్మన్.

# చొంపి గ్రామంలో మంచినీరు సమస్య

## తక్షణమే పరిష్కారం చేయాలి- గిరిజన సంఘం డిమాండ్



అరకులోయ (విజయభానున్యూస్) మండలంలోని చంప్పి పంచాయితీ చొంపి గ్రామలో మంచినీరు సమస్య తీవ్రంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న బుధవారము గ్రామంలో సందర్శించి గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నారు కనీసం ఈ గ్రామంలో మంచినీరు సదుపాయంలేదు ఒక భావ్వి ఉంది నీరు సక్రమంగా రాకపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు గతంలో వీధికొళాయి ద్వారా మంచినీరు సదుపాయం కల్పించడం జరిగింది వీధి కొళాయి మరమ్మతులకు గురైంది అధికారులకు ప్రజాప్రతినిధులకు చాలాసార్లు ఫిర్యాదు చేసిన కనీసం స్పందన లేదుఅన్నారు మండల పరిధి నుంచి ఒక కిలోమీటరు ఉన్న చొంపి గ్రామంలో మంచినీరు కల్పించకపోవడం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనారు అధికారులు స్పందించి మంచినీరు సదుపాయం కల్పించాలని మరమ్మతులకు గురైన వీధి కొళాయి మరమ్మతులు చేసి మంచినీరు సదుపాయం కల్పించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో నూయ్యి పరిశీలించడం జరిగిందనారు . ఎండాకాలం కావడంతో నూయ్యి నీరు రోజు రోజుకీ ఇంకి పోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనారు తక్షణమే మంచినీరు సదుపాయఅధికారులు స్పందించి వెంటనే మంచినీరు సదుపాయం కల్పించాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న గిరిజన సంఘం పంచాయతీ నాయకులు జి జగన్నాథం సిపిఎం పార్టీ రెండవ వార్డ్ నెంబర్, బి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోగేశ్వరరావు,గ్రామస్తులు గెమ్మేల సుందరమ్మ ,పి మితుల లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఉత్సవాలకు ట్రాఫిక్ మళ్లింపు -పోలీస్ బందోబస్తు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ ఉత్సవాల సందర్భంగా భీమిలి పోలీస్ లు భీమిలి ప్రాంతం లో ట్రాఫిక్ మళ్లింపు చేసారు. తగరపువలస నుండి భీమిలి కి వచ్చే ఆటోలు, కార్లు వి ఎం ఆర్ డి ఏ మినీ స్టేడియం వద్ద, ద్విచక్ర వాహనాలు స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ మైదానం వద్ద, వైజాగ్ నుండి దొరతోట మీదగా వచ్చేఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాలు వాహనాలు, యాత కుమ్మరిపాలెం మీదగా వచ్చే వాహనాలు కూడా స్థానిక కృష్ణా కోలనీ యోగాశ్రమం వద్ద, అలాగే వైజాగ్ బీచ్ రోడ్ మీదగా వచ్చే వాహనాలు భీమిలి బీచ్ రోడ్ ఏ పి ఆశ్రమ పాఠశాల ఎదురుగా నిలుపుదల చేయాలని, అలాగే తగరపువలస నుండి భీమిలి కి వచ్చే ఆర్ టి సి బస్సులు స్థానిక ఆర్ టి సి బస్ స్టాప్ వద్ద, వైజాగ్ నుండి దొరతోట మీదగా వచ్చే ఆర్ టి సి, ఇతర ప్రత్యేక బస్సులు కృష్ణా కోలనీ బస్ స్టాప్ వద్ద వైజాగ్ నుండి బీచ్ రోడ్ మీదగా వచ్చే బస్సులు ఏ పి ఆశ్రమ పాఠశాల వద్ద నిలుపుదల చేయాలని విశాఖ జోన్ -1సహాయ పోలీస్ కమీషనర్ కె కుమారస్వామి స్పష్టం చేశారు.

**పోలీస్ బందోబస్తు :** నూకాలమ్మ ఉత్సవాల సందర్భం గా శాంతి భద్రతల విభాగం నుండి 160 మంది పోలీస్ లు, ట్రాఫిక్ విభాగం నుండి 60 మంది పోలీస్ లు బందో బస్తు నిర్వహించ నున్నారని మధురవాడ జోన్ ఏసిపి సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ మైదానం లో జరిగిన పోలీస్ ల సమావేశం లో పాల్గొన్న ఆయన వివరాలను వెల్లడించారు.

నూకాలమ్మ ఉత్సవాలు జరిగే నాలుగు రోజులు స్థానిక ప్రజలు, దూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులు, వాహన దారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.సమావేశం లో భీమిలి సి ఐ జి వెంకట రమణ, ఎస్ ఐ లు సంతోష్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జలశక్తి అభియాన్ పై గ్రామసభ

## ముఖ్యఅతిథిగా డిఎల్ పిఒ కొండలరావు, ఎంపిటిసి, పైలా హాజరు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామంలో పంచాయతీ కార్యాలయం లో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అధ్యక్షతన జల శక్తి అభియాన్ కార్యక్రమం గురించి గ్రామ సభ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడ ఎంపీటీసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , డివిజనల్ పంచాయతీ అధికారి కొండల రావు విచ్చేసారు. ఈ సభ ను ఉద్దేశించి డిఎల్ పిఒ కొండల్ రావు గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను నిల్వ చేసేందుకు వీలుగా కార్యాచరణ లో భాగంగా నేను నీటిని అవసరం మేరకు వాడుకుంటానని ఒక్క నీటిబొట్టును కూడా వృధా చేయనని అనే జల ప్రతిజ్ఞ అందరితో చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిటీసి పైల శ్రీనువాసురావు మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత , ఇంకుడు గుంతలు ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది.

వర్షపు నీటిని నిలువ చేసి భూగర్భంలో నీటి శాతాన్ని పెంచడం వలన రానున్న రోజుల్లో నీటి కొరత ఉండదని , నీటిని వృధా చెయ్యకుండా అవసరమైన మేరకే వాడుకొని జలశక్తిని పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు , పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వార్డు మెంబర్ సిరపురపు రాజేష్ ,వర్రీ హరి , సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా ఫెడరేషన్ అవార్డుల ప్రదానం

## - డిఆర్ఎం అనూప్ కుమార్ సత్పతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ ఆధ్వర్యంలో ఉగాదిని పురస్కరించుకుని పౌర గ్రంథాలయంలో అవార్డుల ప్రధానోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో నిష్ణాతులైన కవులను, కళాకారులను ఎఫ్ఎఎ అవార్డులతో సత్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో కవులకు కళాకారులకు ఒక విశిష్ట స్థానం ఉందని, సంస్కృతి పరిరక్షణలో కళ ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి ఫా డైరెక్టర్ సన్ మూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమం లో చెందిన మాజీ ప్రభుత్వ న్యాయవాది ఎస్ ఎస్ ఎస్ ఎస్ రాజు ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఏయు విజిటింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఉష చీరాల, రామానుజ చార్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలు అభినందించారు. అవార్డులు స్వీకరించిన వారిలో శ్రీ గట్టుపల్లి కోట సుబ్రహ్మణ్యం (%=ఎ%, లెక్చరర్, ప్రదర్శనలు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా గాంధీయిజం ప్రచారం)శ్రీ. బండారు బాల సుబ్రహ్మణ్యం (ట్రెక్కింగ్ మరియు ఫోటోగ్రఫీ) డా. కె. సాయి కమల, (వైద్యం, సంగీతం, కళ మరియు సాహిత్యం) , డాక్టర్ ఎన్ రామకృష్ణ (గణిత శాస్త్రంలో ప్రొఫెసర్, కో-ఆర్డినేటర్ కుప్పిలి గణేష్ పాత్రో లెక్చరర్, సామాజిక నాయకత్వం)) శ్రీ. ఘట్టి వేద భాస్కరం (యోగా గురువు, పతంజలి యోగ కేంద్రం), శ్రీమతి కె. హర్షవల్లి (మహిళా కార్యకర్త, రచయిత్రి, వక్త) కడలి ప్రకాశ రావు, రచయిత మరియు సాహిత్య సేవ), సుధా పూర్ణిమ (క్లాసికల్ డ్యాన్స్ డైరెక్టర్) , డా. రఘుపాత్రుని గణేశ్వర బాబ్జీ (ప్రిన్సిపాల్ & రచయిత),

మణి భూషణ్ కుమార్ (మల్టీ టాలెంట్& డైరెక్టర్) , డబ్బిరు శ్రీకాంత్ (మేనేజ్‌మెంట్, రైటర్ & బిజినెస్) , మిస్టర్ జయ రామ్ పట్నాయక్ (షార్ట్ ఫిల్మ్ మేకర్ యంగ్ ఎక్సలెన్స్), కుమారి ఎస్ సంజన - క్లాసికల్ డ్యాన్స్ (జూనియర్) కుమారి అపర్ణ - క్లాసికల్ డ్యాన్స్ (జూనియర్) , కోన మహేష్ , నాయకత్వం మరియు సామాజిక సేవ, కుమారి కొప్పక శ్రేష్ఠ - శాస్త్రీయ నృత్యం (జూనియర్) కుమారి పినిశెట్టి ప్రణవి - క్లాసికల్ డ్యాన్స్ (జూనియర్), స్నేహలత శీలం (నర్సరీ మరియు పర్యావరణ పరిరక్షణ), కుమారి వి జయ గంగోత్రి (కూచిపూడి &జానపద నృత్యం -యువ ఎక్సెల్లెన్స్) కుమారి వెంకట లిఖిత సాయి (క్లాసికల్ &ఫోక్ -యంగ్ టాలెంట్).

# అప్పన్న అన్నప్రసాదానికి 1లక్ష విరాళం



సింహాచలం (విజయభాను న్యూస్): శ్రీ వరాహా లక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య అన్నదాన పథకం నకు మురళి నగర్ విశాఖపట్నం కు చెందిన రాయుడు సత్యనారాయణ శ్రీమతి లక్ష్మీ కాంతం దంపతులు తమ పేరు న అన్నదానం చేయవలసిందిగా రూ: 1,01,116/లు చెక్కు రూపేనా ఆలయ ఈవో ఎంవి సూర్య కళ కు అందించారు వీరి తరపున కె రాము దంపతులకు స్వామివారి దర్శనం వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆజ్ కా అమృతోత్సవాలు



భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు ఆజ్ కా అమృతోత్సవాలు సందర్భంగా హెచ్ఐవి, ఎయిడ్స్ టీబి మరియు బ్లడ్ డొనేషన్ అవేర్నెస్ క్యాంప్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్ మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన టీబి వ్యాధి రావడానికి గల కారణాల వాటి యొక్క లక్షణాలు ఏ విధంగా ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఊపిరి తిత్తులలో కాకుండా మిగతా అవయవాలకు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయో విద్యార్థులుకు అవగాహన కల్పించారు. అనకాపల్లి హెచ్ఐవి, ఎయిడ్స్ కంట్రోల్ కౌన్సిలర్ వి వి ప్రసాద్ రాజు మాట్లాడుతూ హెచ్ఐవి టీబి కి ఉన్న సంబంధం గురించి వాటి వ్యాప్తి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మంజుల హెచ్ఐవి టీబి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విభాగం వారు ఈ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్.ప్రేమ్ కుమార్, కళాశాల సీనియర్ అధ్యాపకులు బి.సహదేవుడు,ఆంగ్ల అధ్యాపకులు డి.మాధురి, వెంకటరావు,పి.డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న సినీ నటుడు ఆనందభారతి



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలుగు సినీ నటుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ ఆనంద భారతి బుధవారం నాడు దర్శిం చుకున్నారు వీరికి అలయ అధికారులు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



**తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు మండల అధ్యక్షులు మరియు శక్తి కేంద్రాల ప్రముక్ లతో విస్తృత స్థాయి సమావేశం కలిగొట్ల సుబ్రహ్మణ్యం అధ్యక్షత న జరిగింది. ఈకార్యక్రమంకు ముఖ్య అతిధులు గా జిల్లా అధ్యక్షులు రవీంద్ర, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవ్ విచ్చేసారు. సభను ఊదేశించి శక్తి కేంద్ర ఇన్ఛార్జ్ యొక్క పాత్ర మరియూ బూత్ కమిటీల నిర్మాణం గురించి దిశ నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బీజేవైయమ్ రాష్ట్ర కోశాధికారి దిలీప్ నాయుడు, మోర్చా జిల్లా అధ్యక్షుడు మురళి మోహన్ రాజు మరియు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.**



# చెయ్యేరులో అక్రమ లేఅవుట్ కు సన్నాహాలు....

కాత్రేనికోన (విజయభాను న్యూస్) : కాత్రేనికోన మండలం లో అక్రమ లేఅవుట్లు వేసేందుకు మండల పరిధిలోని చెయ్యేరులో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ,పెట్రోలు బంకుకు ఎదురుగా అక్రమ లేఅవుట్ కు సన్నాహాలు చరవేగంగా జరుగుతున్నాయి. సర్వేనెంబరు 243,244లో సుమారు మూడు ఎకరాలు పైబడి కొబ్బరి తోట,చేను ప్రాంతాన్ని చదును చేశారు. కొబ్బరి చెట్లను తొలగించారు.మట్టిని ట్రాక్టర్ల ద్వారా బయటకు తరలించారు. ప్రస్తుతం ఈప్రాంతం ఎడారిలా మారింది.లేఅవుట్ వేయాలంటే రెవెన్యూ శాఖ ద్వారా కన్వర్షన్ చేయించాలి.తర్వాత పంచాయతీ ద్వారా లేఅవుట్ అనుమతి పొందాలి.ఆలూలేదు చూలూలేదు కొడుకు సోమలింగం అన్నట్లుగా ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇంత తతంగం జరుగుతున్నా సంబంధించిన అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదో అన్న విషయం ఉన్నతాధికారులు తేల్చవలసి ఉంది

# తప్పనిసరై గృహ విద్యుత్ ధరల పెంపు

## - చాలా ఏళ్ల నుంచి ధరలు పెంచలేదు - ఆగస్టు నుంచి కొత్త చార్జీలు అమల్లోకి

## - కమీషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి




తిరుపతి (విజయభాను న్యూస్): తప్పనిసరై గృహ వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం వేస్తున్నామని ఏపీఈఆర్సీ కమీషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. 2022 23 రిటైల్ సరఫరా ధరలను చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి, సభ్యులు రాజగోపాల్ రెడ్డి, ఠాకూర్ రామ్ సింగ్ తిరుపతి లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా మీడియాతో కమీషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఇష్టం లేకపోయినా, కష్టంగానే,, విద్యుత్ చార్జీలు పెంచుతున్నామన్నారు.అందరూ అర్థం చేసుకోని సహకరించాలన్నారు. డిస్కంల మనుగడ, వినియోగదారుల ప్రయోజనాలు పరిగణలోకి తీసుకొని పెంచుతున్నాము,దేశమంతా బొగ్గుకు కొరత ఉంది. డబ్బులు పెట్టి కొనాలనుకున్నా లభించ లేని దుస్థితి నెలకొని ఉంది,ఈ పరిస్థితుల్లోనే మరీ భారం పడకుండా, సామాన్యులపై భారం వేస్తున్నాము, సోలార్, విండ్ ఉత్పత్తికి కూడా అధిక ఉంటుంది అనివార్యంగా మారింది,జాతీయ విద్యుత్ టారీఫ్ విధానాన్ని అనుసరించే చార్జీలు పెంచాము, డిస్కంల తనకు కొంత భిన్నంగానే పెంచాము, డిస్కం లు అడిగిన దానికన్నా 300 నుంచి 400 కోట్ల రూపాయలు అదనంగా సమకూరేలా పెంచుతున్నాను, పీపీఏలు సమకూర్చుకోవడానికి కావలసిన నిధులు డిస్కంల వద్ద లేదు. మేము సంతోషంతో ఈ ధరలు పెంచడం లేదు.

పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం లేదా. ఏవి పెరగడం లేదో చెప్పండి.అనేక కారణాల వల్ల డిస్కంలు నష్టంలో ఉన్నా యి. మూడు డిస్కం లు దేశంలో ఉన్న ఏ డిస్కంలకు తీసిపోని విధంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు.

ఈ ప్రకారం 30 యూనిట్ల వారికి యూనిట్‌కు 45 పైసలు పెంచారు. 31 నుంచి 75 యూనిట్ల వారికి యూనిట్‌కు 95 పైసలు పెంచారు. అలాగే 126 నుంచి 225 యూనిట్ల వారికి యూనిట్‌కు రూ.1.57 పెంచగా, 226 నుంచి 400 యూనిట్ల వారికి యూనిట్‌కు రూ.1.16 పెంచారు. 400 యూనిట్లపైన వారికి యూనిట్‌కు రూ.55 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కేటగిరీలను రద్దు చేసి 6 స్లాబ్‌లను తీసుకొచ్చినట్లు ఏపీఈఆర్సీ చైర్మన్ వెల్లడించారు.



రావికమతం మండలం, కె.కొట్నపల్లి గ్రామ సమీపంలో నాటుసారా బట్టీపై ఎస్సై జోగారావు పక్క సమాచారం మేరకు సిబ్బందితో కలసి దాడి చేసి నాటుసారా తయారీకి ఉపయోగపడే బెల్లం పులుపు సుమారు 1300 లీటర్లను ధ్వంసం చేసిన రావికమతం పోలీసులు.

## నిరుపేదలపై విద్యుత్ చార్జీల భారం ఆపాలి

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : 21 సంవత్సరాల తర్వాత 300 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులపై భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. 2000 సంవత్సరంలో బషీర్‌బాగ్ కాల్పులు తర్వాత 300 యూనిట్లపై ఒకపైసా కూడా విద్యుత్ చార్జీలు పెరగలేదు. 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగునున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులపై ఈ భారంమోపడం అన్యాయం. అంతకుముందు విద్యుత్ బోర్డు ఉన్నంతకాలం హెచ్‌టి వినియోగదారులపై అదనంగా విద్యుత్ చార్జీలు వసూలుచేసి పేద వారికి రాయితీలిచ్చారు. దీనినే క్రాస్ సబ్సిడీ విధానం అంటాం. కాని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రివర్స్ క్రాస్ సబ్సిడీ అమలుచేశారు. 1000 యూనిట్లుపైగా వున్న వారికి తగ్గించారు. నిరుపేదలైన వారికి కొత్త శ్లాబులు 30 యూనిట్లపై కూడా భారం మోపారు. ఈ విధానాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఏప్రిల్ 1 నుంచి పెరిగే చార్జీలు 0నుంచి 30యూనిట్లకు ప్రతి యూనిట్‌కు 45 పైసలు పెంచారు. ఈ విద్యుత్ చరిత్రలో ఎన్నడులేదు.31 నుంచి 75 యూనిట్లకు 91 పైసలు, 76-125 యూనిట్లకు రూ.1.40, 126-225 యూనిట్‌కు రూ.1.57, 226- 400 యూనిట్ల శ్లాబ్‌కు యూనిట్‌కు రూ.1.16 పెంచారు.

# కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రితో వైకాపా ఎంపీల భేటీ

- పెండింగ్‌లో ఉన్న పలు అంశాల పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పణ
- ఉపాధి హామీ పని దినాలను 26 కోట్లకు పెంచండి
- బడ్జెట్‌లో గణనీయంగా తగ్గిన ఉపాధి నిధులు.
- 26 కోట్ల పనిదినాలు అడిగితే 14 కోట్లే ఇచ్చారు
- 2,828 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయండి.
- కాఫీ తోటల పనులను నరేగా కింద చేర్చండి
- కరువు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన సాగును అనుమతించాలి
- శ్మశానవాటికల్లో ప్రహరీ నిర్మాణాన్ని నరేగా కింద చేర్చాలి
- పీఎంఏవై(జీ) కింద 90 రోజులు పని దినాలు కల్పించాలి
- సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు డ్రిప్, స్ప్రింక్లర్లు కేటాయించాలి
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి వైఎస్సార్సీపీ ఎంపీల విజ్ఞప్తి



న్యూఢిల్లీ(విజయభాను న్యూస్) : ఉపాధి హామీ పథకం (నరేగా) కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన పని దినాలను 26 కోట్లకు పెంచాలని వైఎస్సార్సీపీ ఎంపీలు బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయసాయి రెడ్డి, పార్టీ లోక్‌సభా పక్ష నాయకుడు పి.వి. మిధున్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్సీపీ ఎంపీల బృందం మంత్రితో భేటీ అయింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో పెండింగ్‌లో ఉన్న పలు అంశాల పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించింది. అపరిష్కృతంగా ఉన్న అంశాలను విజయసాయి రెడ్డి మంత్రికి స్వయంగా వివరించారు.

### బడ్జెట్‌లో గణనీయంగా తగ్గిన ఉపాధి నిధులు....

ఉపాధి హామీ పథకం కోసం బడ్జెట్ కేటాయింపులను క్రమేపీ తగ్గించడం పట్ల విజయసాయి రెడ్డి తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. 2020-21 బడ్జెట్‌లో 1 లక్షా 10 వేల కోట్ల రూపాయలు ఉపాధి హామీ పనులకు కేటాయిస్తే 2021-22 బడ్జెట్‌లో అది 98 వేల కోట్లకు కుదించారు. 2022-23 బడ్జెట్‌లో ఉపాధి నిధులు 73 వేల కోట్ల రూపాయలకు కుదించారు. ఈ మొత్తంలో పెండింగ్ బకాయిలు 18,350 కోట్ల రూపాయలు తీసేసే మిగిలింది కేవలం 54,650 కోట్ల రూపాయలే...అంటే 2021-22 బడ్జెట్‌తో పోల్చుకుంటే నరేగాకు నిధుల కేటాయింపు 50 శాతానికి కంటే తగ్గిపోవడం శోచనీయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 2021-22లో 23.68 కోట్ల పని దినాలు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం 24 కోట్ల పని దినాలను కల్పించినట్లు విజయసాయి రెడ్డి చెప్పారు.

### 26 కోట్ల పనిదినాలు అడిగితే 14 కోట్లే ఇచ్చారు...

ఉపాధి హామీ పని దినాల కేటాయింపుపై గత ఫిబ్రవరిలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించిన సమీక్షలో 26 కోట్ల పనిదినాలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తే ప్రభుత్వం కేవలం 14 కోట్ల పని దినాలే కేటాయించారని విజయసాయి రెడ్డి తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే 9.68 కోట్ల పని దినాలు తగ్గిపోయాయని అన్నారు. ఇది గ్రామీణ ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సుమారు ఒక కోటి మంది పేదలకు నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు 26 కోట్ల పని దినాలు కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

### 2,828 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయండి...

ఉపాధి హామీ పథకం కింద 2021-22 ఆర్థిక సంవత్సరంలో మెటీరియల్ కాస్ట్, అడ్మిన్ కాస్ట్ కింద రెండో విడత విడుదల చేయవలసిన 2,888.64 కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేసి రాష్ట్రంలో ఈ పథకం నిరాటంకంగా అమలు చేయడానికి సహకరించాలని కోరారు.

### కాఫీ తోటల పనులను నరేగా కింద చేర్చండి...

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2009 -10 నుంచి గిరిజన ప్రాంతాల్లో కాఫీ తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తోంది. విశాఖపట్నం జిల్లాలోని తూర్పు కనుమల్లో కాఫీ తోటల పెంపకం వలన అక్కడి గిరిజన కుటుంబాల జీవన స్థితిగతులు మెరుగుపడుతున్నాయి.

కాఫీ తోటల పెంపకంలో భాగంగా నరేగా కింద వేతనానికి సంబంధించిన గుంతల తవ్వకం, మొక్కలు నాటడం వంటి పనులు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో మెటీరియల్ కాంపోనెంట్ ఖర్చులను ఐటీడీఏ, కాఫీ బోర్డు భరిస్తున్నాయి. అయితే నరేగా పనులు కాఫీ తోటల పెంపకంలో నిమగ్నమయ్యే రైతులకు వర్తించవంటూ 2020లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపింది. కాఫీ రైతులకు వేతనాల చెల్లింపును ఉపసంహరించడం వలన అరకు కాఫీ సాగు కష్టసాధ్యంగా మారింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమైన అరకు కాఫీ బ్రాండ్ ప్రతిష్ట దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. కాఫీని ప్రభుత్వం వాణిజ్య పంటగా మాత్రమే గుర్తించి నరేగా కింద దానిని పరిగణించడానికి నిరాకరిస్తోంది.కాఫీ తోటలు విరివిగా ఉండే కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కాఫీ సాగు వాణిజ్య పంటగా ఎస్టేట్‌లలో సాగవుతుంది. కానీ గిరిజన ప్రాంతమైన పాడేరు వంటి ప్రాంతాల్లో కాఫీ సాగు కేవలం గిరిజనుల జీవనోపాధిగా మాత్రమే సాగవుతున్నందున దీనిని ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ గిరిజన ప్రాంతాల్లో కాఫీ తోటల పనులను నరేగా కింద పరిగణించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### కరువు పీడిత ప్రాంతాల్లో ఉద్యాన సాగును అనుమతించాలి...

కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమ జిల్లాల్లో అధిక శాతం రైతులను వారికున్న భూముల విస్తీర్ణాన్ని బట్టి పెద్ద రైతులుగా వర్గీకరించడం జరిగింది. వాస్తవానికి నిరంతర కరవు పరిస్థితులు, నీటి కొరత ఎద్దడి కారణంగా ఆర్థికంగా వెనుకబడిన వారే. సాగు నీరు కొరత, కరువు కారణంగా వారి వ్యవసాయ భూములు నిస్సారంగా మారిపోయాయి. అందువలన కరువు పీడిత ప్రాంతాల్లో భూమి విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా 5 ఎకరాలు సాగుకు వీలైన భూమి కలిగి ఉన్న రైతులు నరేగా కింద ఉద్యాన పంటలు సాగు చేసుకోడానికి అనుమతించాలని కోరుతున్నామని చెప్పారు.

### శ్మశానవాటికల్లో ప్రహరీ నిర్మాణాన్ని నరేగా కింద చేర్చాలి...

గ్రామీణ ప్రాంతాల్లో విపరీతమైన విపరీతమైన నిర్లక్ష్యానికి గురవుతున్న వాటిలో శ్మశానవాటికలు. శ్మశానాలే అయినప్పటికీ ఈ ప్రదేశాలు ప్రజల మనోభావాలతో ముడిపడి ఉంటాయి. పశువులు, పందులు ఇతర జంతువులు యధేచ్ఛగా శ్మశానాల్లో సంచరిస్తున్నందు వలన అవి ఆ ప్రాంతాన్ని అపరిశుభ్రంగా, అపవిత్రంగా మారుస్తుంటాయి. శ్మశానాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలంటే ఆయా జంతువుల ప్రవేశాన్ని అరికట్టాలి. అందుకోసం వాటి చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించాల్సిన తక్షణ అవసరం ఉంది. ప్రహరీ గోడల నిర్మాణం వలన శ్మశాన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించవచ్చు. కాబట్టి శ్మశానాల్లో ప్రహరీ గోడ నిర్మాణాన్ని నరేగా కింద అనుమతించాలని కోరారు.

### పీఎంఏవై(జీ) కింద 90 రోజులు పని దినాలు కల్పించాలి....

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రానున్న మూడేళ్ళలో 30 లక్షల ఇళ్ళు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన మంత్రి అవాస్ యోజన (గ్రామీణ) కింద లబ్ధిదారులు తమ ఇళ్ళ నిర్మాణంలో భాగంగా 90 రోజుల పనిదినాలు పొందడానికి అర్హులు. నరేగా కింద పొందే 100 రోజుల పని హామీకి అదనంగా లబ్ధిదారులకు 90 రోజులు పని దినాలను కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

### పీఎంఏవై (జీ) కింద కేంద్ర సాయం పెంచాలి...

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఒక్కో ఇంటికి కేంద్ర ఇచ్చే ఆర్థిక సహాయంలో ఎలాంటి మార్పులు చేయలేదు. ద్రవ్యోల్బణం, ముడి సరుకుల ధరలు, రవాణా, లేబర్ ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో నిరుపేద లబ్ధిదారులు ఇళ్ళు కట్టుకోవడం సవాలుగా మారింది. అందరికీ ఇళ్ళు అనేది నెరవేరని కలగా మారే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఇంటికి ఇంతని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు డ్రిప్, స్ప్రింక్లర్లు కేటాయించాలి...

రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలు, ఉత్తరాంధ్ర ప్రాంతంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు తరచుగా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ కరువు బారిన పడుతుంటాయి. ఈ కారణంగా రాయలసీమ,

ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాలు లేక వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కాబట్టి ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కింద ఈ రెండు ప్రాంతాలకు చెందిన ఏడు జిల్లాలకు డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సిస్టమ్స్‌ను కేటాయించి ఆయా జిల్లాల్లో సాగు నీటిని సమర్ధవంతంగా వినియోగించేందుకు సహకరించవలసిందిగా మంత్రిని కోరారు.

గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కలిసిన వైఎస్సార్సీపీ ఎంపీల బృందంలో మార్గాని భరత్, పిల్లి సుభాష్ చంద్ర బోస్, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, బెల్లాన చంద్ర శేఖర్, తలారి రంగయ్య, ఆదాల ప్రభాకర రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, ఎన్.రెడ్డప్ప, గోరంట్ల మాధవ్, వైఎస్ అవినాష్ రెడ్డి, మద్దెల గురుమూర్తి, గొడ్డేటి మాధవి, బి.సత్యవతి, వంగా గీత, చింతా అనురాధ ఉన్నారు.

# పలాస దశ – దిశ మార్చిన సీఎం జగన్

- పలాసను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిన ప్రభుత్వం
- పలాస ప్రజల తరుపున సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి డాక్టర్ సీదిరి



శ్రీకాకుళం/పలాస (విజయభాను న్యూస్) : పలాస పేరు వింటే జీడిమామిడి పంటలతో పాటు తెల్ల బంగారం ఎగుమతికి పేరుగాంచిన ప్రాంతంగా గుర్తొస్తుంది. తీరప్రాంతం వెంబండి పచ్చని ఉద్యాన సంపదతో ఎంతో ప్రాముఖ్యత పొందిన విషయం తెలిసిందే. అంతే కాకుండా ఎంతో పోరాట పటిమ కల్గిన చైతన్యవంతం అయిన గడ్డగా పలాస ప్రాంతం అందరికి పరిచయమే కానీ పలాస మరో కొత్త వేదికకు నిలయం కాబోతుంది వివరాల్లోకి వెలితే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన చేస్తున్న క్రమంలో రెవెన్యూ డిజన్ కేంద్రాలను కూడా ఏర్పటు చేస్తుందని దానికి అనుగునంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలాస ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించడం ఎంతో శుభ పరిణామం అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖా, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం మంత్రి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ పలాస డివిజన్ కేంద్రంగా నందిగాం,పలాస, వజ్రపుకొత్తూరు, మందస, కంచిలి, సోంపేట, కవిటి, ఇచ్చాపురం మండలాలతో పాటు పలాస కాశీబుగ్గ ,ఇచ్చాపురం మున్సిపాలిటీలతో కలిపి ఒక కొత్త రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అయ్యిందని తెలిపారు. పలాస కేంద్రంగా డివిజన్ ఏర్పడటం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడింది మొదలు పలాస నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.దశాబ్ధాల కాలంగా పలాస నియోజకవర్గం అభివృద్ధికి నోచికోలేదని ఆ విషయాన్ని గమనించిన సీఎం జగనన్న తన పాదయాత్ర సమయంలో ఉద్దాన ప్రాంత ప్రజల కష్టాలను తెలుసుకుని వాటి తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కిడ్నీ రోగులకు 200 ల పడకల సూపర్ స్పెషాలిటీ కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రి తోపాటు పరిశోధన కేంద్రాన్ని పలాసలో ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే 700 కోట్లు రూపాయలతో ఉద్దాన శుద్దజలం ప్రాజెక్టు నిర్మాణంతో ఇంటింటికి శుద్దజలం అందించేందుకు పనులు చేపట్టారని తెలిపారు. మంచినీళ్ళుపేట జట్టి నిర్మాణం, పలాస కాశీబుగ్గలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు అడ్డంకులు తొలగించి నిర్వాసితులకు 4 కోట్ల 30 లక్షల రూపాయలు చెల్లించేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. కాశీబుగ్గ పలాస కెటి రోడ్డు ఆధునీకరణ పనులతో పాటు నియోజకవర్గంలో పలు మండలాల్లో ఉన్నా గ్రామాలకు రహదారు అభివృద్ధి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని తెలిపారు.

సచువాలయాలు,ఆసుపత్రులు,సామాజిక భవనాలు ఇలా పలాస నియోజకవర్గం గతం ఎన్నడు లేని అభివృద్ధి నేడు జరుగుతున్నది అంటే అది ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలనే సాధ్యం అయ్యిందని అన్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన నన్ను చట్ట సభల్లోకి అవకాశం కల్పించడమే కాకుండా రాష్ట్ర క్యాబినెట్ హోదా కలిగేలా తన మంత్రి వర్గంలోకి తీసుకు వచ్చారని ఇదంత సీఎం జగనన్న కు పలాస మీద ఉన్న ఒక విదమైన ఆలోచన అని ఆయన ప్రజల కష్టాలను దగ్గరగా చూసిన వ్యక్తి కాబట్టి ప్రతి పేద ప్రజలకి ఉపయోగ పడేలా ప్రజా ప్రభుత్వం పేరుతో నేడు పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గర పని చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తానని అన్నారు. పలాస రెవెన్యూ కేంద్రంగా మారడం వలన ఎంతో అభివృద్ధి చెందుతుందని ఇప్పటికే జీడి పరిశ్రమ తో ప్రపంచ నలుమూలల పలాస పేరు వినిపిస్తుందని తెలిపారు. ఇకనుండి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా పలు విభాగాలు పరిపాలన అందిస్తామని అన్నారు. పలాస నియోజకవర్గం,అలాగే డివిజన్ ప్రజల తరుపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధన్యవాదాలు తెలిపారు.

# విదేశాలలో ఉన్నత విద్యకు యువత ఆసక్తి

## గీతం "లక్ష్య" కు అనూహ్య స్పందన



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ విభాగం (జిసిజిసి) ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్నత విద్య అవకాశాలపై యువతలో అవగాహన కలిగించడానికి "లక్ష్య" పేరిట బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని గీతం ఛీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎన్.క్రిష్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. భారతీయ యువతలో సమకాలీన నైపుణ్యాలు ఉన్నవారికి ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందన్నారు. గీతం కెరీర్ సర్వీసెస్ సహాయ డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలకు శిక్షణ నిర్వహించడంతో పాటు విదేశీ విద్య పట్ల ఆసక్తి చూపే విద్యార్థులకు గీతం ప్రాంగణంలోనే వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నూతన నైపుణ్యాలకు డిమాండ్ పెరగడంతో యువత విదేశీ విద్యా సంస్థలలో ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. భారత దేశం నుంచి ఇతర దేశాలకు అలాగే ఇతర దేశాల నుంచి భారత దేశానికి యువత వలసలు పెరుగుతున్నాయని వెల్లడించారు.

విదేశీ విద్య అవకాశాలపై, ఉన్నత విద్యా సంస్థలు నిర్వహిస్తున్న కోర్సులు వాటికి కావలసిన అర్హతలపై జాతీయ స్థాయిలో పేరు పొందిన 11 సంస్థలు హాజరై విద్యార్థులకు వ్యక్తి గత కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాయి. కాగా గీతం లక్ష్య కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందని జిసిజిసి డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ డి.రవికాంత్ తెలిపారు. దాదాపు 600 మంది ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, ఆర్కిటెక్చర్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు అమెరికా, కెనడా,ఆస్ట్రేలియా, జర్మనీ తదితర దేశాలలో ఉన్నత విద్యకు ఎక్కువగా ఆసక్తి కనబరిచారని ఆయన వెల్లడించారు. మరికొందరు విద్యార్థులు సివిల్ సర్వీసెస్, ఐఐటిలలో మాస్టర్ ఇన్ సైన్స్ కోర్సులలో ప్రవేశానికి శిక్షణ ఇవ్వాల్సిందిగా కోరారని తెలిపారు. కార్యక్రమంలో గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**గీతం పూర్వ విద్యార్థినికి నార్త్ కరోలినా వర్సిటీ స్కాలర్‌షిప్**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థిని జి.విష్ణుప్రియకు అమెరికాలోని ప్రపంచ ప్రసిద్ద యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినాలో స్కాలర్ షిప్‌తో చదివే అరుదైన అవకాశం లభించింది. టిసిఎస్ కంపెనీ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో పని చేసిన అనుభవంతో పాటు గీతంలో అందించిన శిక్షణ తనకు ఎంతో ఉపయోగపడిందని విష్ణుప్రియ తెలిపారు. బిజినెస్ ఎనలిటిక్స్‌లో ఎమ్ఎస్ చేయనున్నట్లు అమె వెల్లడించారు.




# ఏపీలోని రహదారులపై 466 బ్లాక్ స్పాట్స్

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్ ) : ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నుంచి అందిన సమాచారం ప్రకారం 2016-2018 మధ్య రాష్ట్రంలోని జాతీయ రహదారులపై 466 ప్రమాదకరమైన స్థలాలు (బ్లాక్ స్పాట్స్) గర్తించినట్లు రాజ్యసభలో బుధవారం రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్‌లను నిర్ధారించేందుకు తమ మంత్రిత్వ శాఖ ఒక ప్రోటోకాల్‌ను రూపొందించిందని మంత్రి తెలిపారు. జాతీయ రహదారిపై 500 మీటర్ల భాగంలో మూడేళ్ళలో అయిదు రోడ్డు ప్రమాదాలు జరిగినా లేదా ఈ ప్రమాదాలలో 10 మంది మరణించినా ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్‌గా గుర్తిస్తారు.

ఆ విధంగా గుర్తించిన బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దేందుకు తాత్కాలిక చర్యలతోపాటు శాశ్వత చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. జాతీయ రహదారులపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించడానికి ముందుగానే వాటిని ముందుగానే నిర్మూలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధింత ఉన్నతాధికారులందరికీ తమ మంత్రిత్వ శాఖ గత ఏడాది సెప్టెంబర్‌లో లేఖ రాసినట్లు తెలిపారు.జాతీయ రహదారులు అభివృద్ధి చేయడానికి ముందుగానే రోడ్డు సేఫ్టీపై ఆడిట్ నిర్వహించి ఆయా నివేదికలను జాతీయ రహదారుల నిర్మాణంలో పాలుపంచుకునే సంస్థలతో పంచుకోవడం జరుగుతుందని అన్నారు. కొత్తగా చేపట్టబోయే రోడ్డు ప్రాజెక్టులు ఏవైనా ముందుగా రోడ్డు సేఫ్టీ ఆడిట్ పూర్తయిన తర్వాతే నిర్మాణం ప్రారంభించాలని కూడా మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించిన బ్లాక్ స్పాట్‌లలో దాదాపు 80 శాతం వరకు శాశ్వతప్రాతిపదికన సరిదిద్దినట్లు మంత్రి వెల్లడించారు.

## రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



# హామీలన్నీ నెరవేరుస్తున్నాం



జలుమూరు, (విజయభాను న్యూస్) : మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంలో ఎంతో ముందున్నామని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రానున్న రెండేళ్లలో ఎంత మేర అవకాశం ఉంటే పేదలకు మరింత మేలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. బుధవారం జలుమూరు మండలంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

తొలుత సైరిగాంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామీణ పశు వైద్యశాల ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థులకు నాడు నేడు తర్వాత అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసిన సంతృప్తి వ్యక్తం చేశారు. అల్లాడలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడేళ్ల కాలంలో ఇంతవరకూ ఎప్పుడూ లేనంతగా అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకున్నామని, ఇంకా రానున్న రెండేళ్లలో మరింతగా సంక్షేమ ఫలాలను ప్రజలు అందుకోనున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఏ పథకాన్ని తీసుకున్నా అవన్నీ ప్రజల జీవన ప్రమాణాలలో మంచి మార్పు తీసుకురావడానికి ఉద్దేశించినవేనని, వాటిని అక్షరాలా సుసాధ్యం చేసిన మంచి ముఖ్యమంత్రి జగన్ రూపంలో మనకు న్నారని అన్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతున్న తీరుపై సచివాలయం సిబ్బందిని పక్కనే ఉంచి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ సారథ్యంలో చాలా అంశాల్లో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని అన్నారు.

కరోనా సంక్షోభ సమయంలో కూడా సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి దేనని అన్నారు. ప్రజలకు ఏది అవసరమో దానిని రాజకీయ, కుల, మత, వర్గ, స్త్రీ, పురుష బేధం లేకుండా మానవత్వంతో అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్న మంచి మనిషి సీఎం జగన్ అని అన్నారు.

ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, సీఈఓ జ్యోతిర్మయి, ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపిపి తంగి మురళీ, ఏడి రవీంద్ర భారతి., మెండ రాంబాబు, బగ్గు రామకృష్ణ, పంచిరెడ్డి లింగమూర్తి, మెజ్జాడ శ్యామలరావు, పంచి రెడ్డి రాజారావు, వెలమల ముసలి నాయుడు, ధర్మాన జగన్, స్థల దాత త్రినాథమ్మ, సురంగి నర్సింగరావు, ఈశ్వరరావు, రాజపు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ ఒకటి నుండి ప్లాస్టిక్ నిర్మూలనపై

# అవగాహన సదస్సు




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఏప్రిల్ నెల ఒకటవ తేదీన ప్లాస్టిక్ నిర్మూలన అవగాహన సదస్సు ను విజయ వంతం చేయాలని జివిఎంసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. "అజాధి కా అమృత్ మహొత్సవ్... స్వచ్ఛ సర్వేక్షణ్" లో భాగంగా "యాక్మీ స్వచ్ఛంద సేవా సంస్థ" ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటవ తేదీన ఉదయం 9.30 నిమిషాలకు స్థానిక స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్లాస్టిక్ నిర్మూలనపై జరగనున్న అవగాహన సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జివిఎంసి మేయర్ ఛాంబర్లో ఆమె విడుదల చేసి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వంటి వస్తువులు వాడటం వల్ల సంభవించే ప్రమాధాలపై సదస్సులో వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యాక్మీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పొలరమర శెట్టి ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన తేదీన ఉదయం 9.30కి స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యే కార్యక్రమంలో మేయర్ హరి వెంకట కుమారి, జివిఎంసి కమీషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ, డిప్యూటీ మేయర్లు, అన్ని వార్డుల కార్పొరేటర్లు, జివిఎంసి అధికారులు, ఏయు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్.సీ.సీ కేడిట్స్, బుల్లయ్య కాలేజ్, ఏ ఎస్ రాజా కాలేజ్, శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ క్యాశప్ తదితర కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని యాక్మీ ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్మీ కార్యదర్శి పి. ఆనంద్ కుమార్, నిర్వాహకులు పర్వేష్, కౌశిక్, కియాలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com